క్లుప్తంగా

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రమేశ్


నియామక పత్రం అందుకుంటున్న రమేశ్

పరకాల : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొజ్జం రమేశ్‌ను నియమించారు. శుక్రవారం వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో నియామకపత్రాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన సంఘం నేతలకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


మాన్యనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శాయంపేట : మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన గుగులోతు మాన్యనాయక్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అందజేసిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ రాంశెట్టి లతలక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ శానం మంజులపరమేష్, జా లిగపు అశోక్, గండి రాజయ్య, పోతు రమేష్, శానం కుమారస్వామి, దాసరి రాజు, శ్రీపతి అశోక్, శానం నరేశ్, తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి


సింగరాజుపల్లిలో ఈత మొక్కలు నాటుతున్న అధికారులు

దామెర : పర్యావరణ పరిరక్షణకు మొక్కలను విరివిగా నాటాలని మండల ప్రత్యేక అధికారి బాలరాజు పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక చెట్టు–అమ్మ పేరు మీద కార్యక్రమం మండలంలోని సింగరాజుపల్లి శివారులో చేపట్టారు. కార్యక్రమంలో గౌడ సంఘానికి సంబంధించిన భూమిలో 250 ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఎకరాల్లో 2500 మొక్కలను ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ఒక వాచర్‌ని ఏర్పాటు చేసేందుకు అంచనాలు పంపించినట్లు చెప్పారు. మానవ మనుగడ కొనసాగాలంటే మొక్కలను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, ఎంపీఓ రంగాచారి, ఏపీఓ శారద, టీఏ సురేందర్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వివాహిత మృతి

దామెర : చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని వెంకటాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుసుమ అనూష(27) ములుగురోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తుంది. జూన్ 14న తన విధులు ముగించుకొని తన భర్త శివతో కలిసి ద్విచక్రవాహనంపై వెంకటాపూర్‌కు వస్తున్నారు. దామెరలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న పాడి గేదెలను తప్పించబోయి ప్రమాదవశాత్తు కిందపడ్డారు. దీంతో అనూష తలకు తీవ్ర గాయాలు కాగా శివకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే హనుమకొండలోని ఓ ఆస్పత్రికి అనూషను తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి తల్లి అల్లె రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

నిధుల విడుదలపై హర్షం

హసన్‌పర్తి: మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ నిమిత్తం రూ.205 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150కిలో మీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుందని పేర్కొన్నారు.

రైతులకు సేవలందేనా ?

- ఎరువులు, విత్తనాల కోసం పరకాలకు పరుగులు
- అక్కడే కొనసాగుతున్న పీఏసీఎస్
- నడికూడకు మార్చాలంటున్న కర్షకులు


పరకాలలో కొనసాగుతున్న మాధారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

నడికూడ : మండలం ఏర్పాటు చేసి దాదాపు తొమ్మిదేళ్లు కావస్తున్నా మండల పరిధిలో ఒక్క సహకార సంఘం లేదు. పరకాలలో ఉన్న మాధారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండలంలోని 12 గ్రామాలతో పాటు పరకాల మండలంలోని రెండు గ్రామాలతో సొసైటీ నడుస్తోంది. పంట రుణాలు, ఎరువులు, విత్తనాల పంపిణీ, ఇతర సేవలందించే సంఘం మండల రైతులకు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతస్థాయి సమావేశంలో రైతులకు సేవలందించేందుకు వీలుగా కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో మండల పరిధిలోని రైతులు పరకాలలో నిర్వహిస్తున్న మాదారం సొసైటీని మండల కేంద్రానికి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవ చూపి మాధారం పీఏసీఎస్‌ను నడికూడకు మార్చాలని మండల రైతులు కోరుతున్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి



పీఏసీఎస్‌లు రైతుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడానికి, రైతులకు అందుబాటులో ఉండాలి, పరకాల నుంచి నూతనంగా నడికూడ మండలం ఏర్పాటు చేయడంతో ఇప్పటికీ మధారం పీఏసీఎస్ అక్కడే కొనసాగుతుంది. దీంతో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

– పరికెల కిషన్‌రావు,
– తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

పరకాలకు వెళ్లాల్సి వస్తోంది



మాకు యూరియా, విత్తనాలు, ,ధాన్యం కొనుగోలు, ఇతర వ్యవసాయ పనుల కోసం పరకాలకు వెళ్లాల్సి వస్తుంది. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి రైతులకు అందుబాటు కోసం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి.

– దుప్పటి రమేశ్, రైతు నడికూడ

స్థానిక ఎన్నికల్లో బలాన్ని పెంచుకుంటాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి


సమావేశంలో మాట్లాడుతున్న కర్రె భిక్షపతి

ఎల్కతుర్తి : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బలాన్ని పెంచుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సీపీఐ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. పార్టీకి చెందిన కవ్వంపల్లి కిషన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భిక్షపతి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ తొందరగా పూర్తి చేసి మండల రైతాంగానికి సాగునీరందించాలన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులకు సాగునీరందక పంటలు ఎండిన పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందించడంతో పాటు సాగునీరందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో సీపీఐ అభ్యర్థులను నిలిపి ఎక్కువ స్థానాలను గెలిపించేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ యువవికాసం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు డబ్బులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో తెలంగాణ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, ఆదరి రమేష్, టేకుమట్ల కుమారస్వామి, శ్రీనివాస్, కుమార్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లను పెంచాలి


ధర్మసాగర్ : మాట్లాడుతున్న కందుకూరు సోమయ్య

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరు సోమన్న

ధర్మసాగర్ : ఆసరా పింఛన్ల పెంపుపై ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరు సోమన్న డిమాండ్ చేశారు. మండలంలోని సాయిపేటలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన సమావేశంలో సోమన్న మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్ పెంచకపోవడమంటే 50 లక్షలకు పైగా ఉన్న పేదలను దగా చేయడమేనన్నారు. ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బండారి సురేందర్, సోంపెల్లి అన్వేష్, సింగారపు పవన్, గంగారపు రాజు ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. వికలాంగుల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఇమ్మడి ప్రవీణ్, అధికార ప్రతినిధిగా సింగారపు పోచయ్య, ఉపాధ్యక్షుడిగా జెల్ల రాజకుమార్, ప్రధాన కార్యదర్శి చేరాలు, సహాయ కార్యదర్శి పవన్ కళ్యాణ్, వితంతువుల కమిటీ అధ్యక్షుడిగా సింగారపు సునీత, అధికార ప్రతినిధిరాలిగా సోంపెల్లి పోషమ్మ, ఉపాధ్యక్షురాలిగా సోంపెల్లి భద్రమ్మ,ప్రధాన కార్యదర్శి మండల అరుణ, ప్రచార కార్యదర్శి సోంపెల్లి కళ, సహాయ కార్యదర్శి సింగారపు శాంతమ్మ, వృద్ధుల కమిటీ అధ్యక్షుడిగా సింగారపు జెన్నయ్య, అధికార ప్రతినిధిగా సోంపెల్లి దుర్గయ్య, ఉపాధ్యక్షుడిగా సోంపెల్లి చిన్న కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా మండల సారయ్యతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మహాగర్జనను జయప్రదం చేయాలి

దామెర : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆసరా పింఛన్ మహాగర్జన సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని హనుకొండ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆసరా పింఛన్, వికలాంగుల పింఛన్‌దారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్, వీహెచ్‌పీఎస్ నాయకులు నల్ల రజిత, మహేందర్, వంగ చేరాలు, సరోజన, చిన్నమ్మ, చంటి, బాబు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

డ్రై డే తప్పనిసరిగా పాటించాలి

- ఎంపీడీఓ గుండె బాబు


వైద్య, జీపీ సిబ్బందితో కలిసి నీటి నిల్వలను పారబోస్తున్న ఎంపీడీఓ బాబు

కమలాపూర్ : దోమల వ్యాప్తి నివారణకు ప్రతీ మంగళ, శుక్రవారాల్లో డ్రై డే తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీఓ గుండె బాబు సూచించారు. మండలంలోని శంభునిపల్లిలో వైద్య, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నివాస గృహాలను సందర్శించి వృథా పాత్రల్లోని నీటి నిల్వలను పారబోయించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ గృహ పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని, పాత గోళాలు, వినియోగంలో లేని కుండలు, మట్టి పెంకులు, కొబ్బరి చిప్పలు, పాత కూలర్లు, గృహ పరిసరాల్లో ఉన్న ప్రతీ వస్తువులో నీరు నిల్వ ఉండకుడా చూసుకోవాలన్నారు. వర్షాకాలంలో దోమల కారణంగా డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వాడవాడలా ఫాగింగ్ చేయించాలని, డ్రెయినేజీల్లో నీరు నిల్వకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ అరుణ్, ఏఎన్‌ఎంలు లావణ్య, సరస్వతి, ఆశ కార్యకర్తలు రజిత, కోమల, సంధ్య, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు వాడకంపై అవగాహన


మాట్లాడుతున్న హెచ్‌ఎం ధర్మ ప్రకాశ్

ధర్మసాగర్ : పొగాకు వాడొద్దని కాంప్లెక్స్ హెచ్‌ఎం ధర్మప్రకాశ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సోషల్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాంఘిక ఉపాధ్యాయుడు రామకృష్ణ సమన్వయకర్తగా పొగాకుకు నో చెప్పండి అనే అంశాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ధర్మ ప్రకాశ్ మాట్లాడుతూ ప్రమాదాల గూర్చి విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. పొగాకు రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం పొగాకు రహిత సమాజం వైపు పాఠశాల సవాల్ (దిస్కూల్ చాలెంజ్ టు వర్డ్స్ టు బాకో ఫ్రీ జనరేషన్) కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థుల సృజనాత్మక వ్యక్తీకరణ ప్రోత్సహించేందుకు, విద్యార్థుల నేతృత్వంలో వారి కార్యకలాపాల ద్వారా సమాజ మద్దతుకు ర్యాలీలు, నినాదాలు, నాటకం, పెయింటింగ్, కవితా రచన లాంటి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇయర్ వైజ్ డిగ్రీ పరీక్షలు నిర్వహించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఇయర్ వైజ్ డిగ్రీ కోర్సుల పరీక్షలు నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా బాధ్యులు కోరారు. ఈ మేరకు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్‌కు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కొంత మంది విద్యార్థులు ఒకటి, రెండు సబ్జెక్టులలో ఫెయిలయ్యారని, అలాంటి వారికి పరీక్షలు నిర్వహించాలని కోరారు.

శ్రావణమాస పూజలు ప్రారంభం


పూజలో పాల్గొన్న మహిళలు

ఆత్మకూరు : స్థానిక పార్వతీదేవి సమేత మహాదేవ స్వామి పంచకూట శివాలయంలో శ్రావణ మాస పూజలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేదమంత్రాల మధ్య శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాదేవస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం కార్యక్రమం నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వచ్చునూరు శరత్ శర్మ, శ్రావణ్ శర్మలు మాట్లాడుతూ శ్రావణమాసం అంతా కూడా ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ప్రతీ సోమవారం స్వామి వారికి ప్రత్యేక రుద్రాభిషేకాలు, శుక్రవారం అమ్మవారికి ఓడి బియ్యం పోయడం, తదితర విశేష పూజలతో పాటు లలితా సహస్రనామా పారాయణం, కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి


ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న ఆరోగ్య సిబ్బంది

వేలేరు : ప్రజలు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి సాయిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని పీచర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో దోమలు, ఈగల ద్వారా వ్యాపించే డెంగీ, మలేరియా, చికున్ గున్యా తదితర వ్యాధులపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఏలు శ్యామలరాణి, ఎస్తేర్, ఆశ కార్యకర్తలు సంపూర్ణ, ప్రేమలత, స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నిండుగా పరకాల చలివాగు



మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఎట్టకేలకు పరకాల చలివాగు చెక్‌డ్యాం నిండిపోయింది. దీంతో చెక్‌డ్యాం నుంచి వరదనీరు పరుగులు పెట్టే అవకాశం ఉండటంతో చలివాగు ప్రవాహం (వాగు ఒడ్డు)కు ఉన్న రైతులు మోటార్లను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. చెక్‌డ్యాంపై నుంచి వరదనీరు వెళ్లడం వంతెన మీదుగా వెళ్లే వాహనదారులు, ప్రజలను ఆకట్టుకుంటుంది. మరో రెండు రోజులు వర్షం ఎడతెరిపి లేకుండా కురిస్తే చలివాగు మత్తడి పడే అవకాశం ఉంది.

– పరకాల

సెంట్రింగ్ వేశారు.. స్లాబ్ మరిచారు

- పూర్తికాని ఇందిరమ్మ మోడల్ ఇల్లు
- ఆరు నెలలు దాటినా పట్టించుకోని అధికారులు


ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సెంట్రింగ్ కట్టి వదిలేసిన మోడల్ ఇల్లు

శాయంపేట : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు సెంట్రింగ్ వేశారు.. కానీ స్లాబ్ ఎప్పుడు పోస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు ఆదర్శంగా నిలిచేలా పనులు ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఆరునెలల క్రితం మోడల్ ఇంటి నిర్మించి గోడలు కట్టి స్లాబ్‌కు సెంట్రింగ్ కట్టి వదిలేశారు. నిధులు లేకనా? అధికారుల నిర్లక్ష్యమా ? అని తెలియడం లేదు. ఇందిరమ్మ ఇల్లు రూ. 5 లక్షల్లోనే అన్ని హంగులతో పూర్తవుతుందని పేదలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నిర్మిస్తున్న నమూనా ఇంటి పనులే పూర్తి కాకపోవడం అందరికి విస్మయానికి గురిచేస్తుంది. ఎంపికైన లబ్ధిదారుల్లో అసక్తి కలిగించడానికి క్షేత్రస్థాయికి తీసుకెళ్లి చేపట్టేందుకు నిర్మిస్తున్నా పనులు మాత్రం పూర్తి కాలేదు. మోడల్ ఇల్లు పూర్తి కాకపోతే అవి ఎవరికీ చూపించేందుకు నిర్మిస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 20–20 చదరపు అడుగుల సైజులో నిర్మించే ఈ మోడల్ ఇల్లు చూడగానే జనాన్ని ఆకర్షించాలి. పెరిగిన ఇంటి సామాగ్రి ధరలతో అదనపు ఖర్చు తడిసి మోపడవుతుందని భయం చాలా మందిలో ఉంది. అందుకే వారిలో ఆ భయం పోగొట్టేలా చూడగానే ముచ్చట గొలిపేలా మోడల్ ఇల్లు నిర్మాణం చేపట్టాలని ఆదేశాలున్నాయి. మోడల్ ఇల్లు అసంపూర్తిగా ఉండడంతో ఈ నమూనా ఇల్లు ఎవరికీ చూపెడుతారు? ఎవరిలో చైతన్యం నింపుతారు? అనే ప్రశ్న ప్రజల్లో లేవనెత్తనుంది. ఇందిరమ్మ ఇల్లును త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించే అధికారులే ఈ మోడల్ ఇంటి నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని ఇందిరమ్మ మోడల్ ఇల్లు చూపించేలా నిర్మాణం పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

- 9 మందిపై కేసు నమోదు


పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

శాయంపేట : మండల కేంద్రంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతూ 9 మంది పట్టుపడగా వారిపై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం చో టు చేసుకుంది. ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపిన ప్రకారం.. మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా చింతల భాస్కర్, ఎండీ.సాధిక్, భోగం సాంబరాజు పట్టుబడగా, దైనంపల్లి సుమన్, కూతాటి రీనాకర్, రాయరాకుల సుమన్, ఎడ్డే ర వీందర్, పిట్టల వికాస్, దైనంపల్లి సుమన్ పారిపోయారు. పేకాటశిబిరంలో 52 పేక ముక్కలు, మూడు సెల్‌ఫోన్లు, రూ.8660 స్వాధీనం చేసుకొని ఇంటి యజమానితో పాటు 9 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పల్లెల్లో పంచాయతీ కార్యదర్శులు కీలకం

- ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పాక శ్రీనివాస్

గీసుకొండ : పల్లెల్లో పంచాయతీ కార్యదర్శులు కీలకమని ఇన్‌చార్జ్ ఎంపీఈఓ పాక శ్రీనివాస్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజుద్దీన్‌తో కలిసి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తగా ఉండాలని చెప్పారు. నీటి నిల్వలను గుర్తించాలని, గుర్తించి గుంతలను పూడ్చివేతకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాలతో ప్రజలు సమస్యల బారిన పడకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. వర్షాకాలంలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలకంగా విధులు నిర్వర్తించాలని కోరారు. సమావేశంలో కార్యాలయ సూపరింటెండెంట్ కమలాకర్, ఏపీఓ చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు వెలికితీయాలి

- జిల్లా ఐఈఈడీ కో–ఆర్డినేటర్ బి.సుదర్శన్‌రెడ్డి


మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

కమలాపూర్: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాల్ని వెలికితీయాలని జిల్లా ఐఈడీ కో–ఆర్డినేటర్ బి.సుదర్శన్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన, ఎజెండా అమలు వంటివి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచి వారిలోని సామర్థ్యాలు వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. టీఎల్‌ఎం ద్వారా సమర్థమైన బోధన, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్, ఆన్‌లైన్ ఎంట్రీ, ఎఫ్‌ఆర్‌ఎస్ అమలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, బడిబాటలో చేర్పించుకున్న కొత్త విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, టీచర్స్ డైరీ, విద్యార్థుల గుర్తింపు కార్డులు, స్టూడెంట్స్ డైరీ వంటివి ప్రతీ పాఠశాలలో తప్పకుండా అమలయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, హెచ్‌ఎం వి.వాణి, కమలాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శివప్రసాద్, ఆర్పీలు కె.దయాకర్, వీఆర్.చారి, ఎం.తేజస్వి, సీఆర్పీలు సుభాశ్, శ్రీనివాస్, కరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.